## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

రఘునాథపల్లి, నవంబర్ 25: అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని కంచనపల్లిలో శనివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గౌడగాని మాధవరావు(37)తో దేవరుప్పుల మండలం అప్పిరెడ్డిపల్లికి గ్రామానికి చెందిన అనితతో 16 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. కొంతకాలం వీరి వైవాహిక జీవితం సాఫీగా సాగింది. వీరికి ఇద్దరు కుమార్తెలు జన్మించారు. వ్యవసాయం చేసుకోవడానికి భూమిలేక పోవడంతో కూలీ పని చేస్తు జీవనం సాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో మాధవరావు మద్యానికి బానిసై భార్యతో తరుచు గొడవపడేవాడు. దీంతో మూడేళ్ల క్రితం అనిత హనుమకొండలోని బంధువుల వద్ద పిల్లలతో కలిసి ఉంటున్నది. ఈ నేపథ్యంలో రెండు రోజుల క్రితం మద్యం సేవించిన మాధవరెడ్డి ఇంట్లోనే మృతి చెందాడు. శనివారం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-315036

LOST PASSPORT
BANGALORE GOPI, S/o. NAIDU GANGULA BANGALORE, Passport Number: E863497, Date of Issue: 22-11-1988, Place of Issued: Hyderabad, My Passport Lost while Shifting my House from Kazipet to Siddarth Nagar.

REAL ESTATE



★రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడి పెట్టడం ద్వారా ప్రతిరోజు ఆదాయం పొందే అవకాశం. యాదగిరిగుట్టలో లగ్జరీ సూట్ ప్లాట్స్ కేవలం 26 లక్షలకే లాంచింగ్ ఆఫర్లో కలవు. సంప్ర|| సెల్: 9381128358
NTK-316686

WANTED

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

వ్యవసాయ భూమి అమ్మబడును

★రెండు ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకానికి కలదు. Near: వంగపల్లి క్రాస్ రోడ్, గ్రామం: లక్ష్మిపూర్, పరకాల-హుజురాబాద్ హైవే, మం. కమలాపూర్, జిల్లా: హనుమకొండ. సెల్: 8121374317.
NTW-00

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

FLATS FOR SALE



★2 x 3 BHK Luxury Flats for Sale Behind Circuit House & Vikas Nagar, Road No. 11. Loan Facility Available. Cell: 7382332244, 7799320832
NTW-321472

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
| --- | --- |
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565



కడవెండిలో ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తున్న మంత్రి ఎర్రబెల్ల దయాకర్‌రావు



మహిళలతో కోలాటం ఆడుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

# బీఆర్‌ఎస్ పాలనలోనే గ్రామాల్లో అభివృద్ధి

- కాంగ్రెస్ హయాంలో ప్రజాసమస్యలపై నిర్లక్ష్యం
- సీఎం కేసీఆర్ సహకారంతో వాగులపై చెక్‌డ్యాముల నిర్మాణం
- బీఆర్‌ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

దేవరుప్పుల, నవంబర్ 25 : ఆరు దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో గ్రామాల్లో భూములు పడావుగా కనిపించేవని, రైతులు, కూలీలు వలసలు పోవడంతో ఇండ్లకు తాళాలు కనిపించేవని బీఆర్‌ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శనివారం మండలంలోని కడవెండిలో మంత్రి ఎర్రబెల్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ శ్రేణులు భారీ ఎత్తున తరలిరాగా పోరుగడ్డ గులాబీ సంద్రమైంది. కడవెండి శివారు హైలెవల్ వంతెన నుంచి కిలోమీటర్ మేర గులాబీ శ్రేణులు ర్యాలీ నిర్వహించి మంత్రి ఎర్రబెల్లికి డప్పుచప్పుళ్లు, బతుకమ్మలతో ఘన స్వాగతం పలికారు. పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి తెలంగాణ సాయుధ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడే జన సముద్రం మధ్య మంత్రి ఎర్రబెల్లి మాట్లాడారు. 15 ఏళ్ల క్రితం కడవెండికి నేను వాగు నుంచి ఇసుకలో నడిచి వచ్చేదన్నారు. ఎంత దూరం వెళ్లినా బీడు భూములు కనిపించేవన్నారు. వచ్చిన ప్రతిసారి సాగునీరు, తాగునీటి కోసం ప్రజలు నిలదీసేదని తెలిపారు. నేడు ప్రత్యేక తెలంగాణలో కడవెండికి వస్తే హైలెవల్ వంతెన స్వాగతం పలుకుతుందన్నారు. వంతెన మించి పక్కకు చూస్తే నిండుకుండలా చెక్ డ్యాము కనిపిస్తుందన్నారు. గ్రామానికి వెళితే సుందరీకరణ, విశాలమైన సీసీ రోడ్లు, పచ్చదనం, పంట పొలాల్లో పచ్చని పంటలు, నూతన గ్రామపంచాయతీ భవనం, దొడ్డి కొమురయ్య విగ్రహం, ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వానకొండయ్య గుట్టపైకి విశాలమైన డబుల్ రోడ్డు దర్శనమిస్తాయన్నారు. ఇవన్నీ ఎలా సాధ్యమయ్యాయో కాంగ్రెస్ నాయకులకు తెలియదా అని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ సహకారం, తన కృషితో గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమైందని చెప్పారు. కాగా తనకు ప్రతిసారి మెజార్టీ ఇస్తున్న కడవెండి గ్రామానికి తానే రుణపడి ఉన్నానని, తీర్చుకుంటానన్నారు.

### కాంగ్రెస్ అంటేనే స్కీములు, స్కాములు

కాంగ్రెస్ పాలన అవినీతిమయమని, ఆ పార్టీ అంటేనే అమలు కాని స్కీములు, స్కాములని మంత్రి ఎర్రబెల్లి అన్నారు. రేవంత్‌రెడ్డి బడాబడా కాంట్రాక్టర్లకు టికెట్లు అమ్ముకున్నారని, అదే కోవలో పాలకుర్తిలో ఓ రియలెస్టేట్ వ్యాపారికి టికెట్ అమ్ముకున్నారని విమర్శించారు. ఓడితే అడ్రస్ లేకుండా పోయే అమెరికా కుటుంబాన్ని పాలకుర్తిలో బరిలో ఉంచిన రేవంత్‌రెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీని మరోసారి మోసం చేశాడన్నారు. ఏ రాష్ట్రంలో లేని హామీలు ఇక్కడ ఇస్తే జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్‌కు సాధ్యం కాదనే విషయం ప్రజలకు బోధపడిందన్నారు. పక్క రాష్ట్రం కర్ణాటకలో ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని, నేడు రైతుకు రోజుకు 5 గంటల కరెంటు ఇస్తున్నామని ఆ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎన్నికల ప్రచారంలో చెప్పి నవ్వులపాలయ్యాడని తెలిపారు. అనంతరం ధర్మాపురంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఉషాదయాకర్‌రావు ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి, జడ్పీటీసీ పల్లా భార్గవీరెడ్డి, ఎంపీపీ బస్వ సావిత్రి, స్థానిక సర్పంచ్ పోతిరెడ్డి బెత్లినారెడ్డి, ఎంపీటీసీ దుబ్బాక కవిత, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు తాటిపల్లి మహేశ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నక్క రమేశ్, రైతుబంధు సమితి కోఆర్డినేటర్ లీనారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ బాషపాక భిక్షపతి, పార్టీ అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు, మండల నాయకులు చింత రవి, బస్వ మల్లేశ్, మొల్గూరి రమేశ్, కోతి ప్రవీణ్, ధర్మాపురంలో పురప్రముఖులు రాజేశ్వర్‌రావు, నరోత్తంరావు, ఏఎంసీ వైస్‌చైర్మన్ అనంతోజు కృష్ణమూర్తి, సర్పంచ్ బజ్జూరి అశోక్, ఎంపీటీసీ లావుడ్యా ఉపేందర్, గ్రామశాఖ అధ్యక్షుడు దేవరాజ్, చిరంజీవి. సురేశ్, నర్ర యాదగిరి, అల్లం ప్రదీప్‌రెడ్డి, కాసాని ఎర్రయ్య, ఎడెల్లి వెంకన్న, వంగాల యాకయ్య ఉన్నారు.



బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డికి మద్దతు ప్రకటిస్తున్న కేయూ విద్యార్థి జాక్ ప్రతినిధులు

# బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లాకు కేయూ జాక్ మద్దతు

**రాజేశ్వర్‌రెడ్డి విజయం కోసం కృషి చేస్తామని నేతల వెల్లడి**

జనగామ, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ) : పోరాడి సాధించుకొని బాగు చేసుకుంటున్న తెలంగాణ సంపదను కాంగ్రెస్ రూపంలో కర్నాటక గద్దలు దోచుకుపోయేందుకు కుట్ర జరుగుతున్నదని కాకతీయ యూనవర్సిటీ విద్యార్థి జాక్, తెలంగాణ విద్యార్థి జాక్ ఆందోళన వ్యక్తం చేసింది. శనివారం జనగామలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలమాకుల కొమురయ్య, టీజీవీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇట్టబోయిన తిరుపతి యాదవ్, పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇండపాక విజయ్‌కన్న, గిరిజన శక్తి రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గుగులోతు రాజు నాయక్, విద్యార్థి జేఏసీ కన్వీనర్ మేడ రంజిత్‌కుమార్, టీజీవీపీ రాష్ట్ర కోఆర్డినేటర్, కేయూ జాక్ కోకన్వీనర్ కొండపాక రాజేశ్, కేయూ జాక్-కోఆర్డినేటర్ నేరెళ్ల ప్రశాంత్ మాట్లాడారు. విద్యార్థి, యువకులు ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న తెలంగాణలో 10 ఏండ్లలో సంక్షేమం, అభివృద్ధిని ప్రాధాన్యత క్రమంలో ముందుకు తీసుకువెళ్లిన కేసీఆర్ రానున్న ఐదేళ్లలో విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగుల అంశాలను ప్రధాన ఎజెండాగా ఎంచుకున్నారని చెప్పారు. సమైక్యవాదుల ఆలోచనలు, పొరుగు రాష్ట్రమైన కర్నాటక కాంగ్రెస్ నేతల కనుసన్నల్లో తెలంగాణ సంపదపై కన్నేసి ఎన్నికల్లో విషప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. మన రాష్ట్రం..మన ప్రభుత్వం నినాదంతో కేయూ జాక్ బీఆర్‌ఎస్ అభ్యర్థులకు మద్దతు ప్రకటిస్తున్నదని చెప్పారు. 50ఏండ్లలోజరగని అభివృద్ధిని 10ఏండ్లలో తెలంగాణలో సీఎం కేసీఆర్ చేసి చూపించారన్నారు. కాంగ్రెస్, టీడీపీ ఒకవైపు, బీజేపీ, జనసేన మరోవైపు జతకట్టి ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టి, తప్పుడు హామీలు ఇచ్చి, విషప్రచారంతో మళ్లీ ఆంధ్రా పెత్తందార్ల చేతుల్లోకి తెలంగాణను తీసుకువెళ్లే ప్రయత్నాన్ని విద్యార్థి, నిరుద్యోగ యువత అడ్డుకోవాలని వారు పిలుపునిచ్చారు. 3వ సారి కేసీఆర్ సీఎంగా చేస్తేనే తెలంగాణలో మరింత సంపద సృష్టించి గతంలో కంటే ఎక్కువ పంచుతారని అన్నారు. ఇప్పుడిప్పుడే పచ్చబడుతున్న తెలంగాణపై ఢిల్లీ గద్దలు కన్నేసి తన్నుకుపోయే కుట్రలను గమనించాలని కోరారు. సీఎం కేసీఆర్‌కు అతి దగ్గర ఉండే జనగామ బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా గెలిస్తే జనగామ రూపురేఖలు మారుతాయని, అందుకే తాము ఆయన గెలుపు కోసం పనిచేస్తామని చెప్పారు. పల్లా ఒక విజన్ ఉన్న నాయకుడని వారు పేర్కొన్నారు.

## ఎన్నికల కమిషన్ ఆదేశాలను అమలు చేయాలి

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 25 : ఎన్నికల కమిషన్ ఆదేశాలను అధికారులు, సిబ్బంది అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య ఆదేశించారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని శనివారం ఆయన తనిఖీ చేశారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను, ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను, పంపిణీ కేంద్రాల వివరాలను పరిశీలించారు. అనంతరం మండలంలోని కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలోని 120, 121 పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. జిల్లాలోని జనగామ, స్టేషన్ ఘన్‌పూర్, పాలకుర్తి నియోజకవర్గాల్లో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు శివలింగయ్య తెలిపారు. పోస్టల్ బ్యాలెట్లకు దరఖాస్తు చేసుకున్న వారు, దివ్యాంగులకు, 80 సంవత్సరాలకు పై బడిన వృద్ధులకు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ నిర్వహిస్తామన్నారు. ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులు అప్రమత్తంగా, జాగ్రత్తగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్, ఎన్నికల నోడల్ అధికారులు కొండల్ రెడ్డి, మొగులప్ప పాల్గొన్నారు.



వివరాలు తెలుసుకుంటున్న శివలింగయ్య